Equip & Grow
పిల్లలే ప్రముఖులు

# డ్రామా క్లూలు

ఆదివారం పాఠశాల
CBI
పిల్లల బైబిల్ దర్యాప్తు

## డ్రామా (నాటిక) క్లూలు

ఉపాధ్యాయుల కోసం చేతి పుస్తకము

## నాటకం 1

వ్యాఖ్యాత: ఈ కథ కల్పన కానీ కొన్ని పేర్లు మరియు ప్రదేశాలు అమాయకులను రక్షించడానికి మార్చబడ్డాయి.
సైనికుడు: ప్రియా, నా రోజు ఎలా గడిచిందో నువ్వు నమ్మలేవు, నేను కేవలం బ్రతికి ఉండగలిగాను!
భార్య: అక్కడికి వెళ్ళద్దని నీకు చెప్పాను, కానీ నువ్వు వినవు.
సైనికుడు: అవును, నువ్వు చెప్పింది నిజమే, కానీ నా ప్రియా, నువ్వక్కడ లేవు, అక్కడ ఏమి జరుగబోతుందో నీకు తెలియదు.
భార్య: నా తండ్రి కత్తి ఎక్కడ ఉంది?
సైనికుడు: [గుసగుసలాడుతూ] దానిని నేను ఎఫేస్ డామ్మిం శిబిరంలో వదిలేసాను
భార్య: మంచిది, ఇది సమయము, శారిం రోడ్ కు వెనక్కు వెళ్లి దాన్ని తిరిగి తీసుకురావటానికి.
సైనికుడు: నేను తేలేను. వాళ్ళు నన్ను చంపేస్తారు..
భార్య: సరే నువ్వు తేలేకపోతే, ఇక్కడ కూడా నువ్వు బాగా ఉండే అవకాశం తక్కువగా కనిపిస్తోంది.
సైనికుడు: నాకు తెలుసు నువ్వు కోపంగా ఉన్నావు, కానీ నేను నీ తండ్రి కత్తి కోసం వెనక్కి వెళ్ళట్లేదు.
భార్య: [నిట్టూరుస్తూ] నీకు భయం ఐతే హ్యూజ్ ని కానీ, ఇంకా కావాలంటే అతని పెద్ద అన్నను కానీ ఎందుకు నీతో తీసుకెళ్లకూడదు?
సైనికుడు: నేనది చెయ్యలేను. అతని అన్న చనిపోయాడు. మేము ఓడిపోయాము.
భార్య: [రొట్టె పిండి కలుపుతున్న గిన్నెని కింద పడేసింది పిండి నేలంతా పడింది] ఓహ్, నా ప్రియాఏమి జరిగింది?
సైనికుడు: నీకు చెప్పాను అది చాలా విచిత్రం అని. మేము ఎఫేస్ వద్ద గుడారం వేసాము, ఇది నీకు సొకొహ్ ద్వారా తెలుసు. మేము వారిని దాదాపు ఒక నెల పాటు చుట్టుముట్టాము మరియు బీఫ్ వాళ్ళ పెద్ద అన్నయ్య ప్రతి రోజు వారి వద్దకు వెళ్లి వారిని పోరాడమని సవాలు చేసాడు మరియు వారిని ఎక్కువగా ఎగతాళి చేసాడు. అది ఎంత సరదాగా ఉందంటే మేము మా కవచాలు కూడా వేసుకోలేదు, మేము కేవలం బయటకు వెళ్లి వారిని అతను ఆటపట్టించటం చూసేవాళ్ళము. మీ తండ్రి కత్తిని పోగొట్టుకోకూడదని నేను దానిని గుడారంలో పెట్టాను.
భార్య: గుడారంలోనా? గుడారం అంటే గుర్తొచ్చింది, గుడారాన్ని వెనక్కి తెచ్చావా?
సైనికుడు: లేదు.
భార్య: అయ్యో,మనం క్యాంపింగ్ కోసం ఈ సంవత్సరం దేనిని ఉపయోగించుకుందాము?
సైనికుడు: ప్రియా, ఎవ్వరూ ఇంకా గుడారాన్ని కానీ కత్తిని కానీ కలిగి లేరు, నేను ఇంత వేగంగా ఉన్నందుకు చాలా అదృష్టవంతుడిని. కనీసం నేను ఇంటికి చేరగలిగినందుకు సంతోషం, చాలా మంది ఇల్లు చేరలేదు.
భార్య: సరే, ఇంటికి స్వాగతము. మనము ఎలాగో అలా గడుపుదాము. నేను నువ్వు లేని లోటు అనుభవించాను.
సైనికుడు: నేను కూడా.

## నాటకం 2

వ్యాఖ్యాత: ఈ కథ కల్పితం కానీ కొన్ని పేర్లు మరియు ప్రదేశాలు అమాయకులను రక్షించటానికి మార్చబడ్డాయి.
గూఢచారి: పాదముద్రల చిత్రాలు పొందండి, అది సెట్ సంఖ్య 5 వలె కనిపిస్తుంది.
టెక్: సరే, నా వద్ద 2 సెట్ల పురుషుల పాదముద్రలు ఉన్నాయి. వారు పరిగెత్తుతున్నట్లు కనిపిస్తోంది.
గూఢచారి: అక్కడ బూటు ముద్రలు కూడా ఉన్నాయి, వారు కాపలా కాసినట్లు ఉన్నారు, వారెంత దుమ్ము చేసారో చూడు.
టెక్: ఇవి చాలా చిన్నగా కనిపిస్తున్నాయి. అక్కడ బహుశా ఇద్దరు లేదా ముగ్గురు ఒక మోస్తరుగా ఉండే ఆడవారు ఉండి ఉండవచ్చు.
గూఢచారి: [చుట్టూ చూసి ఇంకొక పాదముద్రను గమనిస్తాడు] దీని సంగతి ఏమిటి, ఈ ముద్ర చాలా పెద్దదిగా కనిపిస్తోంది ఇది ఇక్కడ నుంచి మొదలు [చుట్టూ చూస్తూ] ఇక్కడనుంచి [చుట్టూ చూస్తూ] టెక్???
టెక్: అవును? [కెమెరా నుండి చూస్తూ]
గూఢచారి: నేర దృశ్యాన్ని కలుషితం చేయటం గురించి నీకు ఏమి చెప్పాను?

# నాటకం 2

టెక్: [గుటక వేస్తూ] నేను మళ్ళీ అలా చేస్తే పని నుండి తొలగిస్తారు అనా?
గూఢచారి: నువ్వు ఇప్పటి వరకూ ఇక్కడ పని చేసావా?
టెక్: లేదు.
గూఢచారి: గట్టిగా ఆలోచించు, నువ్వు ఇక్కడ నడిచావా, చూసావా, లేదా ఇక్కడి మురికి గురించి కనీసం ఆలోచించావా?
టెక్: లేదు, నేను ఒట్టు వేస్తున్నాను!
గూఢచారి: నువ్వు, నేను ఇక్కడకి రాకపోతే ఇక్కడ ఇలాంటి జతల పెద్ద పాదముద్రలు [పెద్ద పాదముద్రలను చూపిస్తూ] ఒక ప్రదేశంలో మాత్రమే ఎందుకు ఉన్నాయి ఇంకెక్కడా ఎందుకు లేవు?
టెక్: ఈ ఆడవారు ఏదో మోసికెళ్తున్నట్లు ఉన్నారు.
గూఢచారి: అవును, కానీ అలాంటి నిజంగా పెద్దవి కాదు, ఇలాంటి చిన్న సీసాలు మరియు కాగితాలు వంటివి మోసికెళ్ళారు.
టెక్: పరిగెత్తుతున్న పురుషులు అంత పెద్దవి పట్టుకెళ్ళలేరు.
గూఢచారి: నాకిది అర్థం కాలేదు. ఒక జత ఉత్తి కాలిముద్రలు ఉన్నాయి అవి గుహ బయటకు వచ్చాయి కానీ లోపలకి కాదు. ఈ పరిగెత్తుతున్న పురుషుల ముద్రలు, ఆ జత బూటు ముద్రలు, ఇంకా ఎక్కడనుంచో మొదలై పెద్ద రాయి వద్దకు వెళ్ళిన ఆ భారీ ముద్రలు.
టెక్: గత రాత్రి వచ్చిన భూకంపం కావచ్చు. ఐతే తోట మాత్రం బాగా సంరక్షించినట్లు కనిపిస్తోంది.
గూఢచారి: ఇప్పుడు ఏమి అన్నావు?
టెక్: తోట బాగా సంరక్షించినట్లు ?
గూధచారి: కాదు, దానికి ముందు...

# నాటకం 3

వ్యాఖ్యాత: ఈ కథ కల్పితం కానీ అమాయకులను రక్షించటానికి కొన్ని పేర్లు మరియు స్థలాలు మార్చబడ్డాయి.
కెప్టెన్: నేను ఒక రిపోర్ట్ దాఖలు చెయ్యాలి.
కోస్ట్ గార్డ్: సరే, అసాధారణ సంఘటనలు నివేదించటానికి ప్రామాణిక పత్రాలు. మీకు ఏ పత్రం కావాలి?
కెప్టెన్: ఓడపై నుంచి పడిపోయిన మనిషి.
కోస్ట్ గార్డ్ : సరే, మీరు అతన్ని తిరిగి రాబట్టారా?
కెప్టెన్: లేదు సర్, రాబట్టలేదు.
కోస్ట్ గార్డ్: వాతావరణం ఎలా ఉంది? మీరు భయంకర తుఫానులో చిక్కుకున్నారా?
కెప్టెన్: అవును సర్, అది మమ్మల్ని అలా అందరినీ తీసికుని వెళ్ళింది.
కోస్ట్ గార్డ్: సరే, మీరు మీ సరుకును కూడా పోగొట్టుకున్నారా? మీరు మీ సరుకును, సిబ్బందిని కోల్పోయి ఉంటే ఈ పత్రాన్ని పూరించండి.
కెప్టెన్: అతను ఒక ప్రయాణికుడు.
కోస్ట్ గార్డ్: ఓ, సరే, ఐతే మీరు ఈ అదనపు పత్రాన్ని నింపండి మేము మృతుని కుటుంబానికి తెలియజేయటానికి, అతనికి వ్యక్తిగత ప్రభావాలు ఉన్నాయా?
కెప్టెన్ : చూడండి సర్, నేను అతను మరణించాడని ఖచ్చితంగా చెప్పలేను.
కోస్ట్ గార్డ్: సరే, మీరు అతనిని సముద్రంలో భయంకర తుఫానులో కోల్పోయారు కదా?
కెప్టెన్: నిజానికి అవును, కానీ అది తుఫాను యొక్క చివరిలో.
కోస్ట్ గార్డ్: అతని కోసం మీరు వెనక్కి వెళ్ళటానికి ప్రయత్నించారా?
కెప్టెన్ : అతను ఒక రకంగా.... అతన్ని పట్టుకునే ముందే అదృశ్యమయ్యాడు.

# నాటకం 4

వ్యాఖ్యాత: ఈ కథ కల్పితం కానీ అమాయకులను రక్షించటానికి కొన్ని పేర్లు మరియు ప్రదేశాలు మార్చబడ్డాయి
పోలీసు: క్షమించండి సర్, నా భాగస్వామి, నేను మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడగాలని అనుకుంటున్నాము
పాదచారి: తప్పకుండా ఆఫీసర్, దేని గురించి?
పోలీసు: గత రాత్రి హైవే మీద గుద్ది, పారిపోయిన ఒక రిపోర్ట్ మేము అందుకున్నాము.
పాదచారి: అయ్యో. మీకు తెలుసా అందుకే నేను ఆ హైవే ల మీద ఒంటరిగా ప్రయాణం చెయ్యను. మీ అధికారులు కొందరే విస్తరించి ఉంటారు, మరియు ఆ హైవే బందిపోట్ల కదలికలతో నిండి ఉంటుంది.
పోలీసు: [తన భాగస్వామిని చూస్తూ] నేను బందిపోట్ల గురించి ఏమీ అనలేదు, నువ్వు?
పోలీసు 2: లేదు, నేను ఖచ్చితంగా అనలేదు.
పోలీసు: వారు బందిపోట్లు అని మీకెలా తెలుసు? గత రాత్రి మీరు ఎక్కడ ఉన్నారో వివరాలు చెప్పగలరా?
పాదచారి: హ్మ్, దగ్గరలోని శరణార్థుల నగరంలో నా కుటుంబాన్ని సందర్శించాను, మరియు గత రాత్రి ఇంటికి నడుస్తూ తిరిగి వచ్చాను పొద్దున్న పనికి వెళ్ళవచ్చని.
పోలీసు: ఆహా, ఐతే గత రాత్రి మీరు హైవే మీద ఉన్నారు?
పాదచారి: అవును సర్,
పోలీసు: మీరు 180 సెం.మీ పొడవు, మధ్యస్తంగా ఉన్న మురికితో కళ్ళతో దుష్టుడిలా కనిపించే మనిషిని రోడ్ పక్కన కొట్టేసి పడేయటం చూసారా?
పాదచారి: లేదు, కావచ్చు, నేనేదో చూసి ఉండవచ్చు కానీ అతన్ని సరిగ్గా చూడలేదు.
పోలీసు 2: [నోటు పుస్తకం తీసి ఈ విషయం రాసుకున్నాడు]
పోలీసు: మీరతన్ని చూడలేదా, లేదా చూడాలని అనుకోలేదా?
పాదచారి: చూడండి, నేను సిద్ధంగా ఉండాలి, నేను ఉదయం పనికోసం పిలవబడ్డాను మరియు నేను ఇందులో ఇరుక్కోదలచుకోలేదు. వాళ్ళు నన్ను మళ్ళీ పనికి పిలవకపోతే ఎలా? వాళ్ళు మళ్ళీ పిలవటానికి ఎంత సమయం పడుతుందో ఎవరికి తెలుసు?
పోలీసు 2: హహహహహ. అతను సహాయం చెయ్యాలని అనుకోలేదు, ఎందుకంటే అతను సేవకు పిలువబడవచ్చు, హ హ, అది నవ్వు వస్తుంది, ఐతే మీరు పిలువబడ్డారు?
పాదచారి: పరవాలేదు, అది అంత ముఖ్యమైనది కాదు.
పోలీసు: నా ప్రశ్నలు ఇంతే. కావాలంటే మళ్ళీ మిమ్మల్ని పిలువవచ్చా?
పాదచారి: ఎప్పుడైనా సరే, నేను సహాయం చెయ్యటానికి ఆనందిస్తాను.
పోలీసు 2: [పాదచారి వైపు అపనమ్మకంగా చూస్తాడు.]

# నాటకం 5

వ్యాఖ్యాత: ఈ కథ కల్పితం కానీ అమాయకులను రక్షించటానికి కొన్ని పేర్లు మరియు స్థలాలు మార్చబడ్డాయి.
పోలీసు: క్షమించండి మేడం?
మేడంచెప్పండి ఆఫీసర్?
పోలీసు: మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడగాలి అనుకుంటున్నాను.
మేడం: మీవంటి మంచి, అందమైన అధికారి కోసం ఏదైనా సరే.
పోలీసు: ఆ, ఉమ్మ్, అవును, సరే మీరు రాత్రి రెండవ ప్రకటన ముందు ఏమైనా చూసారా అని ఆలోచిస్తున్నాను.
మేడం: అంటే మీ అర్థం ఎదురు వీధిలోని జేరేష్ మరియు ఆమె పేద భర్త ఇంటివద్ద అనా?
పోలీసు: ఖచ్చితంగా.
మేడం: సరే, అది ఒక రకంగా చాలా విచిత్రం, చూడండి, ఎందుకంటే వారం మొత్తం అతని ఇంటి ముందు కార్మికుల భవనం ఉంది.
పోలీసు: ఇంకా చెప్పండి. [పుస్తకం బయటకు లాగి రాసుకుంటూ ఉంటాడు]
మేడం: చూడండి, అది ఆత్మహత్యలా కనిపిస్తుందని నాకు తెలుసు, కానీ, నన్ను అడిగితే అది చాల విచిత్రం. ఆ మొత్తం విషయంలో ఏదో సరిగ్గా లేదు.
పోలీసు: అంటే, అది మీరు ఆత్మహత్య అని భావించటం లేదా?
మేడం: నిజానికి, అది చాలా చిన్నది. అలాంటి చెడ్డ మనిషి, ఇంకా అది నా సమస్య కాదని నేను అనుకుంటున్నాను, కానీ అతను వేరే వారి కోసం ఏదో ప్రణాళిక వేసి ఉంటాడు, కానీ ఒక రోజు అతను ఎంత గొప్పవాడో ఊరంతా చెప్తూ ఉండటం నేను విన్నాను... మరియు ఇప్పుడు 'భం' నా పొరుగువాడు భయంకర ఉరికొయ్యకు వేలాడుతున్నాడు!

## నాటకం 6

వ్యాఖ్యాత: ఈ కథ కల్పితము కానీ అమాయకులను రక్షించటానికి కొన్ని పేర్లు మరియు ప్రదేశాలు మార్చబడ్డాయి.
చెత్త మనిషి: [సెల్ ఫోన్ లో మాట్లాడుతూ] హలో, రవాణా? నేను ఒక ఫిర్యాదు చెయ్యాలనుకుంటున్నాను.
రవాణా: [విసుగు ధ్వనిస్తూ] సరే, ఏంటది చెత్త మనిషీ?
చెత్త మనిషి: మిమ్మల్ని తిరిగి ఇబ్బంది పెడుతున్నందుకు క్షమించండి, కానీ ఇది చిన్నది. దీని గురించి ఏదైనా చెయ్యాలి.
రవాణా: దేని గురించి ఏదైనా చెయ్యాలి?
చెత్త మనిషి: మొత్తం ప్రదేశంలో వాడేసిన బ్యాండ్-ఎయిడ్లు మరియు బ్యాండేజ్ లు ఉన్నాయి.
రవాణా: సరే, ప్లాస్టిక్ చేతి తొడుగులు వేసుకొని తీసెయ్యండి.
చెత్త మనిషి: కాదు, మీకు అర్థం కాలేదు, అవి అన్ని చోట్లా ఉన్నాయి [త్రేన్చుతూ], ఇక్కడ కనీసం డజను మంది రోతపుట్టించే జబ్బు మనుషులు ఉండి ఉండాలి వారు తమ బ్యాండేజ్ లను ఇక్కడ చింపుతూ ఉండాలి, ఇది చాలా భీభత్సంగా ఉంది.
రవాణా: సరే, నువ్వు ఎక్కడ ఉన్నావు?
చెత్త మనిషి:గ్రామానికి పశ్చిమం వైపు జెరూసలేం హైవే దక్షిణ దిశకు వెళ్ళే మార్గంలో.
రవాణా: సరే, ఆఫీసర్ జో డ్యూటీ లో ఉన్నాడు, పట్టణంలో కి వచ్చే గుంపు పై అతని నివేదికను పూర్తి చెయ్యగానే దారిలో ఆగమని చెప్తాను.
చెత్త మనిషి: ఓహ్, ఆఫీసర్ జో వద్దు, అతను నాకు ఏమీ సాయం చెయ్యడు.
రవాణా: కానీ, అందుబాటులో ఉన్న ఆఫీసర్ అతను ఒక్కడే ఇప్పుడు లేదంటే షిఫ్ట్ మారాలంటే నువ్వు ఇంకా రెండు గంటలు వేచి చూడాలి.
చెత్త మనిషి: ఓహ్, సరే ఐతే, పర్లేదు నేను ఇవన్నీ [త్రేన్చుతూ] శుభ్రం చేస్తాను [త్రేన్చుతూ].

## నాటకం 7

వ్యాఖ్యాత: ఈ కథ కల్పితం అయినప్పటికీ, అమాయకుల రక్షణ కోసం కొన్ని పేర్లు అలాగే ప్రదేశాలు మార్చడం జరిగినది.
పోడ్: ముది, ముది, ముది, ముత్తాత గారూ?
ముది, ముది, ముది, ముత్తాత: యువకుడా చెప్పు!
పోడ్: మీ బడిలో జరిగిన పరిశోధనాత్మక విచారణ గురించి చెప్ప గలరా?
ముది, ముది, ముది, ముత్తాత: తప్పకుండా, నా పక్కనే నడుస్తూ ఉండు, ఎందుకంటే ఇవాళ నేను ఈ వరస మొత్తం నాట్లు పూర్తి చేయాలి కాబట్టి రేపు రావలసిన అవసరం ఉండదు. నుదుటి మీద చెమట తుడుచుకుంటాడు.
పోడ్: బాగుంది! అంటే నేను అత్యంత ముఖ్యమైన పరిశోధన గురించి తెలుసుకోబోతున్నన్న మాట. నాకు తెలిసిన అత్యంత ముదుసలి వ్యక్తి నుంచి అతని చాలా పాత జ్ఞాపకాల గురించి తెలుసుకుంటున్నాను.
ముది, ముది, ముది, ముత్తాత: నువ్వు అందుకోసం నన్ను ఎన్నుకున్నావు కదూ?
పోడ్: అంతే మరి. అయితే చెప్పండి ఈ పర్వతాలు ఇక్కడికి ఎలా వచ్చాయో చెప్ప గలరా?
ముది, ముది, ముది, ముత్తాత: నిట్టూర్పు. నేను ముదుసలినే గాని దుమ్ము ధూళి అంత పాత వాడిని కాను.
పోడ్: సరే, ఆ నది గురించి చెప్పండి.
ముది, ముది, ముది, ముత్తాత: నేను యిక్కడ కొన్ని జలపాతాలు ఉండటం చూసాను కాని అప్పుడు నేను చాల చిన్న వాడిని, ఆ తర్వాత నేను మళ్ళీ ఇక్కడికి రాలేదు.
పోడ్: అయితే, మీకు గుర్తున్న అతి పురాతన విషయాల గురించి చెప్పండి.
ముది, ముది, ముది, ముత్తాత: జంతువులు. నేను, నా భార్య ఉదయ సమయాలలో బయటికి వెళ్లే వాళ్ళం, ఆ జంతువులని చూస్తూ ఉదయపు అల్పాహారం తీసుకుంటూ ఉండేవాళ్ళం. అప్పుడు నేను ఆంటూ ఉండే వాడిని ఏమంటే అక్కడ చూడు, చాల బాగుంది కదూ, ఆమె అనేది ఆ పెద్ద గోధుమ రంగుదా లేక దాని పైన ఉన్న ఎర్రదా? ఆ తర్వాత కొంత సేపటికి మేము కనుగొనే వాళ్ళం అలాగే మా ఉదయ అల్పాహారం తీసుకునే వాళ్ళం. అదే సమయంలో ఆ జంతువులు చేసే అల్లరి, చిలిపి పనులు చూస్తూ ఉండేవాళ్ళం.
పోడ్: నిజంగానా? అయితే అది ఇంకా బాగా ఉండేది అనుకుంటున్నాను .
ముది, ముది, ముది, ముత్తాత: నిజంగానే. ఏమో నువ్వో, లేక నీ పిల్లలలో ఎవరో ఒకరు అవి కలసి రావడం చూస్తారేమో.
పోడ్: అది ఇంకా అద్భుతం గా ఉంటుంది.

# నాటకం 8

వ్యాఖ్యాత: ఈ కథ కల్పితం అయినప్పటికీ, అమాయకుల రక్షణ కోసం కొన్ని పేర్లు అలాగే ప్రదేశాలు మార్చడం జరిగినది
వైద్యుడు: హలో గార్డ్, నేను జాన్ ని పరీక్షించడానికి వచ్చాను.
గేటు కెప్టెన్: ఓహో, అది అవసరం లేదు.
వైద్యుడు: నీ ఉద్దేశ్యం ఏమిటి? నేను అతనికి పూర్తి విశ్రాంతి తీసుకోవాలని కఠినమైన ఆదేశాలు ఇచ్చాను. అతను ఈ రాత్రి మొత్తం అలా ఉంటాడని నాకు గట్టి నమ్మకం. అందుకనే, అతనిని పరీక్షించడానికి నేను వచ్చాను.
గార్డ్: సరి, మీకు అప్పగించిన పని 'వచ్చుట' నుండి 'వెళ్ళుట' కి మార్చబడినది.
వైద్యుడు: అరె ఇది మరీ కొత్తగా ఉన్నదే. జాన్ మరణించినాడా లేక బాగు పడినాడా?
గార్డ్: నాకు తెలియదు. నా దగ్గర ఉన్న కాగితం మీద ఆ విషయం రాయబడి లేదు. మీకు అప్పగించిన పని "వచ్చుట" నుండి 'వెళ్ళుట ' కి మార్చబడినది అని మాత్రం నేను చూసాను.
వైద్యుడు: అది చాల అసహజంగా ఉన్నది. కాని పెద్ద వాళ్ళు ఈ విషయం గమనించారా, నేను వారితో మాట్లాడాలి అనుకుంటున్నాను.
గార్డ్: వాళ్లకి ఈ విషయం తెలుసు, అయినా వాళ్ళు ఈ విషయం లో మీకు సహాయ పడతారని నాకు నమ్మకం లేదు.
వైద్యుడు: ఎందుకలాగ? వాళ్ళు సహాయం కోసం వెళ్ళారని అనుకుంటున్నాను.
గార్డ్: వెళ్లారు, కాని యజమాని వెళ్లి, అతనిని రావద్దని చెప్పాడు. ఏమయిందో నాకు తెలియదు గాని, నిన్న యజమాని వెళ్ళిన తర్వాత, మీ ఆదేశాలు అతను మార్చాడు.
వైద్యుడు: సరే అయితే నేను మీ యజమాని తో మాట్లాడతాను.
గార్డ్: వీల్లేదు, అతను 'వెళ్ళు' అన్న తర్వాత మీరు 'వస్తాను' అనలేరు కదా.
వైద్యుడు: ఖచ్చితంగా, మీ సమయానికి చాలా ధన్యవాదములు.

# నాటకం 9

వ్యాఖ్యాత: ఈ కథ కల్పితం అయినప్పటికీ, అమాయకుల రక్షణ కోసం కొన్ని పేర్లు అలాగే ప్రదేశాలు మార్చడం జరిగినది
ఇన్స్పెక్టర్ (తలుపు తట్టి) శుభోదయం, ఆరోగ్య విభాగం నుంచి వచ్చాను. మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడగాలి.
క్రీస్తు శిష్యుడు: (తలుపు తీసి) చెప్పండి ఇన్స్పెక్టర్ గారు?
ఇన్స్పెక్టర్: యిక్కడ ఆరోగ్య సంరక్షణ జరుగుతున్నదని నా దగ్గర నివేదిక ఉన్నది. మీరు వైద్య వృత్తి చేస్తున్నారా?
క్రీస్తు శిష్యుడు: లేదండి.
ఇన్స్పెక్టర్: ప్రయాణికుల పట్ల మీ వ్యవహారం వర్ణించండి.
క్రీస్తు శిష్యుడు: అతను తన గుంపుతో నా వద్దకు వచ్చాడు.
ఇన్స్పెక్టర్: మీరు అతనికి ప్రత్యేక మైన ఆహారం ఇచ్చారా?
క్రీస్తు శిష్యుడు: అతని గుంపులో చాల మంది ఉన్నారు, ఆ ప్రయాణికుడు ఏమైనా తిన్నాడని రూఢిగా చెప్పలేను. అతను చాలా సమయం ప్రార్థన లోనే గడిపాడు.
ఇన్స్పెక్టర్: మీరు అతనిని బాగా చూసారా?
క్రీస్తు శిష్యుడు: నిజానికి లేదండి, నేను అతనికి సహాయం చేస్తానని చెప్పాను, వైద్యుడిని పిలుస్తానని చెప్పాను కాని, అతను నన్ను ఆ పని చేయనివ్వలేదు. అతను మరి ఎవరి కోసమో ఎదురు చూస్తున్నాడు.
ఇన్స్పెక్టర్: అయితే, అతను తన గుంపు లో నుంచి ఎవరినైనా వాళ్ళ కోసం పంపాడా?

# నాటకం 9

క్రీస్తు శిష్యుడు: లేదు, నిజానికి వాళ్ళు ఎవరితోనూ మాట్లాడ లేదు. అతను వచ్చాడు, ప్రార్థించాడు, వేచి ఉన్నాడు.
ఇన్స్పెక్టర్: తర్వాత ఏమి జరిగింది?
క్రీస్తు శిష్యుడు: కొన్ని రోజుల తర్వాత, ఎవరో ఒకతను వచ్చాడు, అతనిని తాకాడు, అతనికి కొన్ని విషయాలు చెప్పాడు, అతనిని శుభ్ర పరిచి వెళ్లి పోయాడు.
ఇన్స్పెక్టర్: అతను వైద్యుడా? అతను ఏమైనా మందుల రాసాడా? ఏమైనా పరికరాలు వాడాడా?
క్రీస్తు శిష్యుడు: లేదు, లేదు, లేదు.
ఇన్స్పెక్టర్: వాళ్ళు స్నేహితులా?
క్రీస్తు శిష్యుడు: నిజానికి వాళ్లు శత్రువులని నేను అనుకున్నాను, కాని వాళ్లు స్నేహితుల మాదిరి నటించినారు. మొత్తం విషయం నాకు అయోమయంగా ఉన్నది.
ఇన్స్పెక్టర్: సరి, మీ సహాయానికి కృతజ్ఞతలు. నాకు మరింత సమాచారం కావాలంటే నేను మిమ్మల్ని ఎక్కడ చూడవచ్చును?
క్రీస్తు శిష్యుడు: స్ట్రెయిట్ స్ట్రీట్ లో మా యింట్లో ఉంటాను.

# నాటకం 10

వ్యాఖ్యాత: ఈ కథ కల్పితం అయినప్పటికీ, అమాయకుల రక్షణ కోసం కొన్ని పేర్లు అలాగే ప్రదేశాలు మార్చడం జరిగినది.
ఆపరేటర్: అత్యవసర సేవల విభాగం, మీ అత్యవసరం ఏమిటి?
ఫినియస్: నేను నమ్మదగిన చావు బెదిరింపు పొందాను.
ఆపరేటర్: ఇది ఎప్పుడు జరిగింది?
ఫినియస్: క్రితం రాత్రి. ఆ బెదిరింపు నా సోదరుని ద్వారా నా తండ్రికి అందించబడినది.
ఆపరేటర్: అలాగా, అర్థమైనది అనుకుంటున్నాను. నీ సోదరుడు నిన్ను చంపుతానని బెదిరించినాడు కదూ?
ఫినియస్: అలా కాదు.
ఆపరేటర్: అయితే అతను మీ సోదరుడు కాదా?
ఫినియస్: నా ఉద్దేశం అది కాదు. అతను నన్ను చంపుతానని బెదిరించలేదు.
ఆపరేటర్: నీ సోదరుడు కాని వాడు నిన్ను చంపబోవటం లేదు.
ఫినియస్: అంతే, అంతే.
ఆపరేటర్: అయితే ఈ అత్యవసర విభాగం లో సమాచారం ఇచ్చేందుకు ఏమి లేదుగా!
ఫినియస్: అయితే, అతను చెప్పిన ప్రకారం, దేవుడు నన్ను మరియు నా సోదరుడిని ఒకే రోజున చంపిస్తానని చెప్పాడు.
ఆపరేటర్: అయితే దేవుడు మిమ్ములనిద్దరినీ ఒకే రోజు చంపించ బోతున్నాడు?
ఫినియస్: నిజమే.
ఆపరేటర్: ఒక క్షణం, నేను మీ గొంతు గుర్తించాను అనుకుంటున్నాను. మీరు ఆ పశువుల మాంసం తినే లావు మతాధికారి కదూ?
ఫినియస్: కాదు, నువ్వు నన్ను నా సోదరునిగా పోల్చుకున్నావు. నాకు పక్కటెముకలు ఇష్టం.
ఆపరేటర్: చూడండి, మీ పట్ల క్రూరంగా ఉండటం నా ఉద్దేశ్యం కాదు, కాని అతను తప్పు చేసినట్లు నేను ఎప్పుడూ వినలేదు. యింకా, నువ్వు దేవుని యెడల పాపం చేసినచో, నీకు ఎవరు సాయం చేస్తారు?
ఫినియస్: ఓ హో! అది చాలా క్రూరం. అయితే మీరు ఒక అధికారిని పంపిస్తున్నారా?
ఆపరేటర్: క్షమించాలి. ఈ విషయంలో మేము నీకు ఏమి సాయం చేయ లేము. నువ్వు మీ తండ్రితో మాటలాడి అతను ఈ విషయంలో సాయం చేయగలడేమో తెలుసుకో.
ఫినియస్: మంచిది. కృతజ్ఞతలు. గుడ్ బై!

# నాటకం 11

కథకుడు: ఈ కథ కల్పితం అయినప్పటికీ, అమాయకుల రక్షణ కోసం కొన్ని పేర్లు అలాగే ప్రదేశాలు మార్చడం జరిగినది
దూత: నేను మళ్ళీ వచ్చాను.
మేరీ: అతను ఏమి చెప్పాడు?
దూత: గొప్ప వార్త, ఈ అనారోగ్యం చావుకు దారి తీయదు.
మేరీ: (ఏడవడం మొదలు పెడుతుంది).
దూత: ఏమైనది?
మేరీ: అతను ఇప్పటికే చనిపోయాడు.
దూత: ఇదెలా సాధ్యం? అతను మరో రోజు వరకు రాలేనట్లు కనిపించలేదు.
మేరీ: నాకేమి అర్థం కావడం లేదు, అతను చనిపోడు అన్న మాట సరిగానే విన్నావా?
దూత: నన్ను చూడనివ్వు (కాగితం ముక్కని లాక్కుని చదువుతాడు), అవును దీనర్థం అదే. "ఈ అనారోగ్యం చావుకు దారి తీయదు.
మేరీ: ఏది, అది నాకివ్వు (కాగితం చదువుతుంది)
దూత: నీకు జరిగిన నష్టానికి చింతిస్తున్నాను.
మేరీ: అతను వస్తున్నానని చెప్పాడు కదూ?
దూత: అవును.
మేరీ: సరే అయితే, అతను ఇక్కడికి వచ్చినప్పుడు, నేను అతని తో మాట్లాడతాను ఎందుకంటే నాకేమి అర్థం కావడం లేదు. (ఏడుపు మొదలెడుతుంది).
దూత: యింకా ఏమన్నా ఉన్నదా?
మేరీ: నేను దహన ఏర్పాట్లు మొదలు పెట్టాలి. పూల వ్యాపారి దగ్గర పూలు పంపించే ఏర్పాటు చేయించు ఎందుకంటే నేను యిక్కడ మరింత సహాయం కోసం ఏర్పాట్లు చేసుకోవాలి.
దూత: తప్పకుండా.

# నాటకం 12

వ్యాఖ్యాత: ఈ కథ కల్పితం కానీ అమాయకులని రక్షించటానికి కొన్ని పేర్లు మరియు ప్రదేశాలు మార్చబడ్డాయి.
ద్వారపాలకుడు: హలో ఆఫీసర్, మీకు ఈ రోజు ఏ విధంగా సహాయపడగలను?
పరిశోధకుడు: శుభ మధ్యాహ్నం [బాడ్జ్ తీసి మళ్ళీ జేబులో పెడతాడు] నేను కొన్ని ప్రశ్నలు అడగవచ్చా?
ద్వారపాలకుడు: అవును, ఖచ్చితంగా.
పరిశోధకుడు: ఈ రోజు ఈ భవనంలో రెండు హత్యలు జరిగాయి అని నాకు అర్థం అయ్యింది
ద్వారపాలకుడు: హ్మ్మ్ లేదు సర్, నేను అవి ఆత్మహత్యలు అంటాను.
పరిశోధకుడు: వాటిని ఎందుకు ఆత్మహత్యలు అంటున్నారు? ఎలాంటి నోట్ వదిలారని ఆధారం లేదు. వీటికి ఆత్మహత్య లక్షణాలు లేవు.
ద్వారపాలకుడు: వారు ఒక మోసపు ప్రణాళిక వెయ్యాలని ప్రయత్నించారు కానీ భయంకరమైన తప్పు జరిగి దాని ఫలితం వారి సొంత మరణం అయ్యింది.
పరిశోధకుడు: నువ్వు ఎక్కడ ఉన్నావు?
ద్వారపాలకుడు: ఎప్పటిలాగే, నా పాదాలు తలుపు దగ్గరే ఉన్నాయి.
పరిశోధకుడు: ఈ నాటకంలో నీ పాత్ర ఏమైనా ఉందా?
ద్వారపాలకుడు: అవును సర్, నేను మృతదేహాలను గది బయటకు కరోనర్ వద్దకు తెచ్చాను అతను వాటిని మృతదేహాలను భద్రపరిచే చోటికి తరలించాడు.
పరిశోధకుడు: అవునా, ఐతే మీరు మృతదేహాలను చూసారా?
ద్వారపాలకుడు: అవును సర్, ఒక పురుషుడు, స్త్రీ ఉన్నారు.
పరిశోధకుడు: మీరు మోసినప్పుడు వారి ఒంటిమీద ఎవైన కోతలు, గాయాలు ఉన్నాయా?
ద్వారపాలకుడు: లేదు సర్, వారు ఆరోగ్యంగా కనిపించారు, మరణించారు తప్ప.
పరిశోధకుడు: బయట చూసి లోపల ఏమి జరుగుతోందో ఊహించటం కష్టం కదా?

## నాటకం 12

ద్వారపాలకుడు: మీరు అది చెప్పటం తమాషా, అదే వాళ్ళు అనుకున్నారు. కానీ నేను చెప్తున్నాను, ఈ గదిలో ఎక్కువ మంది దగాకోరులు కనిపించరు.
పరిశోధకుడు: ఏమి అన్నావు?
ద్వారపాలకుడు: ఇక్కడ అబద్ధాలకోరులు లేరు.
పరిశోధకుడు: అంతకు ముందు.
ద్వారపాలకుడు: ఓ, ఆ లేనివారు లోపల ఏమి జరుగుతుందో చూడగలరు.

## నాటకం 13

వ్యాఖ్యాత: ఈ కథ కల్పితం కానీ అమాయకులను రక్షించటం కోసం కొన్ని పేర్లు మరియు ప్రదేశాలు మార్చబడ్డాయి.
సంచారి: ఏమి వెతుకుతున్నావు?
ప్రైవేటు పరిశోధకుడు: ఇంత పొడుగు ఉన్న ఒక యువకుని అంతర్ధానాన్ని పరిశోధిస్తున్నాను. అతను ఒక ప్రత్యేకమైన జాకెట్ ను ధరించి ఉండవచ్చు .
సంచారి : ఓ అవును, నేను చూసాను, కొన్ని రోజుల క్రితం వచ్చాడు.
ప్రైవేటు పరిశోధకుడు: అతను ఎక్కడికి వెళుతున్నాడో తెలుసా?
సంచారి : దోతన్ వెళుతున్నాడు అనుకుంటాను.
ప్రైవేటు పరిశోధకుడు: దోతన్ ఎందుకు?
సంచారి : అతని సోదరులు అక్కడికి వెళ్ళటం గురించి మాట్లాడుకోవటం నేను విన్నాను, అందువలన వారికోసం అతను వచ్చినప్పుడు అక్కడికి వెళ్లారు అని అతనికి చెప్పాను.
ప్రైవేటు పరిశోధకుడు: ఇంకా ఏమైనా విన్నావా?
సంచారి : అవును, నేనే వారి సోదరుడిని ఐతే వారి వద్దకు వెళ్లేవాడిని కాదు. వారు అతనిపై నిజంగా కోపంగా ఉన్నారు.
ప్రైవేటు పరిశోధకుడు: ఆసక్తికరం, ఎందుకో విన్నావా?
సంచారి : బహుసా, అతను వారి చెడు ప్రవర్తన గురించి తమ తండ్రికి ఫిర్యాదు చేసాడు మరియు వారు చిన్న గొంతులతో దేని గురించో మాట్లాడుకున్నారు నేను వినలేకపోయ్యాను.
ప్రైవేటు పరిశోధకుడు: వినలేదా, వినాలని అనుకోలేదా?
సంచారి : అక్కడక్కడ విన్నాను కానీ అర్థం కాలేదు, అందరు సోదరులు దేని గురించో ఉద్విగ్నంగా ఉన్నారు.డాన్ చాల మొండి వాడు, కానీ బెన్, అదే అతని పేరు అనుకుంటాను కొంచెం ఎక్కువ ప్రశాంతంగా ఉన్నాడు
ప్రైవేటు పరిశోధకుడు: సోదరులు ఎక్కడికి వెళ్ళారో నువ్వు అతనికి చెప్పావా
సంచారి : అవును, అతను డోతన్ చేరుకునేసరికి సురక్షితంగా ఉండటానికి కావలసినంత చల్లబడి ఉంటారు అనుకున్నాను.
ప్రైవేటు పరిశోధకుడు: నేను ఖాయంగా అలా అనుకోవట్లేదు.
సంచారి : ఎందుకు, ఏమైనా జరిగిందా?
ప్రైవేటు పరిశోధకుడు: అవును, అతను కనిపించట్లేదు మరియు మరణించాడని భావించబడుతున్నాడు. అతని తండ్రి అతను కనపడకుండా పోయినప్పటి ముందు మరియు వీలయితే అతని అవశేషములు తీసుకొని వెళ్ళే మధ్యలో ఏమి జరిగిందో కనుక్కునేందుకు నన్ను కుదుర్చుకున్నారు.
సంచారి : అయ్యో, పిచ్చి పిల్లవాడు, అతను తప్పిపోయినట్లు కనపడ్డాడు. నేను నిజంగా సహాయం చేయటానికి ప్రయత్నించాను, నాకు తెలియదు!

**www.childrenareimportant.com**
info@ChildrenAreImportant.com
WhatsApp: +1 (971) 328-2783